1st Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 264 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 01 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 264 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 01 September 2025 PAGES : 8 PRICE : 3/-

# చంద్రబాబు రాజకీయ ప్రస్థానంలో ఓ మైలురాయి..



## తొలిసారి సీఎం అయి నేటికి 30 ఏళ్లు!

**1995 సెప్టెంబర్ 1న ఉమ్మడి ఏపీ సీఎంగా తొలిసారి బాధ్యతలు**
**నారావారిపల్లె నుంచి జాతీయ రాజకీయాల వరకు సాగిన ప్రస్థానం**
**హైటెక్ సిటీ, జన్మభూమి, డ్వాక్రా సంఘాలతో ప్రత్యేక గుర్తింపు**
**నాలుగున్నర దశాబ్దాల కెరీర్‌లో నాలుగోసారి ముఖ్యమంత్రిగా పాలన**
**నవ్యాంధ్ర పునర్నిర్మాణ బాధ్యతలతో ప్రస్తుతం అధికారంలో కొనసాగింపు**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 31)**
తెలుగు రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన నేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన రాజకీయ ప్రస్థానంలో ఓ కీలక మైలురాయిని చేరుకున్నారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేసి నేటికి (సెప్టెంబర్ 1) సరిగ్గా -మిగతా 2లో

# యూపీఎస్సీ అభ్యర్థుల కోసం 'ప్రతిభా సేతు'.. మోదీ ఏం చెప్పారంటే?




**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 31)**
యూపీఎస్సీఅభ్యర్థుల కోసం ప్రత్యేకంగా 'ప్రతిభా సేతు' పోర్టల్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. దీని ద్వారా యూపీఎస్సీ అభ్యర్థులకు అనేక ప్రయోజనాలు ఉన్నట్లు మన్‌కీ బాత్ 125వ కార్యక్రమంలో మోదీ తెలిపారు. దేశంలోని కఠినమైన పరీక్షల్లో సివిల్ సర్వీసెస్ ఒకటని.. ప్రతి ఏడాది ఎంతో మంది అభ్యర్థులు రాస్తుంటారన్నారు. ఎంతో సమయం, డబ్బును ఖర్చు చేసి నిజాయతీగా కష్టపడుతున్న అభ్యర్థులు ఒక్కోసారి స్వల్ప తేడాతో సివిల్స్ తుది జాబితాలో చోటు దక్కించుకోలేకపోతున్నారని.. ఇలాంటి వారి కోసం 'ప్రతిభా సేతు' పోర్టల్‌ను ప్రవేశపెట్టినట్లు చెప్పారు.

సివిల్స్ పరీక్షల అన్ని దశలలో ఉత్తీర్ణత సాధించి.. మెరిట్ లిస్టులో పేరు లేని అభ్యర్థుల వివరాలను ఇకపై ఈ పోర్టల్‌లో ఉంచనున్నట్లు ప్రధాని వెల్లడించారు. ఈ వివరాలను ప్రైవేట్ కంపెనీలు తీసుకొని.. తమ సంస్థలలో వారికి ఉపాధి కల్పించవచ్చని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. -మిగతా 2లో

# గవర్నర్ హోదాలో సొంతగడ్డకు విచ్చేసిన అశోక్ గజపతిరాజు

**విజయనగరంలో గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుకు ఘన స్వాగతం పలికిన అధికారులు**
**స్వాగతం పలకడానికి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన అశోక్ గజపతిరాజు**
**అశోక్ గజపతిరాజును సత్కరించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 31)**
గోవా గవర్నర్ హోదాలో తొలిసారిగా విజయనగరం జిల్లాలోని తన స్వగృహానికి చేరుకున్న పూసపాటి అశోక్ గజపతిరాజు దంపతులకు ఘన స్వాగతం లభించింది. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, జిల్లా అధికారులు, పోలీసులు ఘనంగా -మిగతా 2లో

# కర్ణాటక సీఎంతో రామ్ చరణ్ భేటీ

**మైసూరులో పెద్ది షూటింగ్**
**అదే సమయంలో మైసూరు పర్యటనకు వచ్చిన సీఎం సిద్ధరామయ్య**
**తనను కలవాలని రామ్ చరణ్ కు సీఎం ఆహ్వానం**
**రామ్ చరణ్ తో ప్రధానంగా సినిమాల గురించి చర్చించిన కర్ణాటక సీఎం**



**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 31)**
గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ఆదివారం నాడు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. రామ్‌చరణ్ ప్రస్తుతం తన కొత్త సినిమా షూటింగ్ కోసం మైసూరులో ఉన్నారు. అదే సమయంలో, సీఎం సిద్ధరామయ్య కూడా మైసూరు పర్యటనకు విచ్చేశారు. ఈ క్రమంలో, ఆయన రామ్ చరణ్ ను ఆహ్వానించారు. ఈ నేపథ్యంలోనే రామ్ చరణ్... మైసూరులో సీఎం సిద్ధరామయ్యను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు కాసేపు మాట్లాడుకున్నారు.ప్రస్తుతం రామ్‌చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' సినిమా చిత్రీకరణలో పాల్గొంటున్నారు. ఈ షూటింగ్ కొన్ని రోజులుగా మైసూరులో జరుగుతోంది. ఇదే సమయంలో సీఎం సిద్ధరామయ్య కూడా నగరంలో ఉండటంతో, రామ్‌చరణ్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ భేటీలో రామ్‌చరణ్ ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించగా, సిద్ధరామయ్య కూడా చెర్రీకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సమావేశంలో ఇద్దరూ ప్రధానంగా సినిమాల గురించి చర్చించుకున్నట్లు సమాచారం.'పెద్ది' చిత్రానికి సంబంధించి మైసూరులో ప్రస్తుతం ఓ భారీ పాటను చిత్రీకరిస్తున్నారు. ఏకంగా వెయ్యి మంది డ్యాన్సర్లతో ఈ పాటను ఎంతో గ్రాండ్‌గా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2026 మార్చి 27న విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# ఇంటింటికీ స్మార్ట్ రేషన్ కార్డులు.. తెనాలిలో స్వయంగా అందించిన మంత్రి నాదెండ్ల



4

**సెప్టెంబర్ 15లోగా ఇంటింటికీ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామన్న మంత్రి నాదెండ్ల**
**క్యూఆర్ కోడ్, పోర్టబులిటీ సౌకర్యాలతో ఆధునిక సాంకేతికతతో కార్డులు**
**అభివృద్ధి, సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ముందుందని తెలిపిన కేంద్ర మంత్రి పెమ్మసాని**
**ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల హామీని అమలు చేస్తున్నామని వెల్లడి**

# డ్రాగన్, ఏనుగు ఒక్కటవ్వాలి.. భారత్-చైనా సంబంధాలపై జిన్‌పింగ్


4

# జెట్ ఇంజిన్లను తయారుచేస్తాం



**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 31)**
ఉగ్రవాదం, ప్రాంతీయ సంఘర్షణలు, వాణిజ్య యుద్ధాలతో నిండిపోయిన ప్రస్తుత కాలంలో విదేశీ సరఫరాలపై భారత రక్షణ రంగం ఆధారపడటం మంచిది కాదని, దేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని కాపాడటంలో సైనిక స్వావలంబన అత్యంత కీలకమైనదని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. శనివారం ఆయన దిల్లీలో ఓ ప్రముఖ మీడియా సంస్థ నిర్వహించిన రక్షణ సదస్సులో ప్రసంగించారు. -మిగతా 2లో

# మంత్రి నారా లోకేశ్ కు మరో అరుదైన గౌరవం

**ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆహ్వానం**
**స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావాలని పిలుపు**
**ఆహ్వాన లేఖను పంపిన ఆస్ట్రేలియన్ హైకమిషన్**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 31)**
ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కు మరో అరుదైన గౌరవం దక్కింది. విద్యారంగంలో సంస్కరణల ద్వారా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు మంత్రి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి -మిగతా 2లో

# యూపీఎస్సీ అభ్యర్థుల కోసం 'ప్రతిభా సేతు'.. మోదీ ఏం చెప్పారంటే?

ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని పరీక్షిస్తున్నాయి..

దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటం, వరదలపై మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని పరీక్షిస్తున్నాయన్నారు. అనేక రాష్ట్రాల్లో భారీ వరదల కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోయారని.. వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారన్నారు. తీవ్రంగా శ్రమిస్తున్న జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాలు , భద్రతా దళాలు, సామాజిక కార్యకర్తలు, వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

జమ్మూకశ్మీర్ మరింత ముందుకు వెళ్తోంది..

వినాశకరమైన ప్రకృతి వైపరీత్యాలు జమ్మూకశ్మీర్‌ను అతలాకుతలం చేస్తున్నప్పటికీ.. అనేక విషయాల్లో ముందుకు వెళ్తుందన్నారు. ఇటీవల శ్రీనగర్‌లోని దాల్ సరస్సులో నిర్వహించిన ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్ గురించి మోదీ ప్రస్తావించారు. దేశ్యాప్తంగా 800 మందికి పైగా అథ్లెట్లు ఇందులో పాల్గొన్నారన్నారు. పురుషులతో సమానంగా మహిళా అథ్లెట్లు కూడా ఇందులో ప్రతిభ చూపారన్నారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా కశ్మీర్‌లోని పుల్వామాలో తొలి సారిగా డే-నైట్ క్రికెట్ మ్యాచ్ జరిగిందని పేర్కొన్నారు. దేశం మార్పువైపు పయనిస్తోందనడానికి ఇవి ఉదాహరణగా నిలిచాయన్నారు.

# చంద్రబాబు రాజకీయ ప్రస్థానంలో ఓ మైలురాయి..

30 సంవత్సరాలు పూర్తయింది. నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన ఆయన ప్రస్తుతం నాలుగోసారి సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తుండటం విశేషం. 1994 ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించిన తర్వాత పార్టీలో చోటుచేసుకున్న అనూహ్య రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఎన్టీఆర్ స్థానంలో చంద్రబాబు నాయుడు శాసనసభాపక్ష నేతగా ఎన్నికయ్యారు. ఆ క్రమంలో 1995 సెప్టెంబర్ 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన తొలిసారి బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా నారావారిపల్లెలోని ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకున్నారు.

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పరిపాలనలో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 'ప్రజల వద్దకే పాలన', 'జన్మభూమి', 'శ్రమదానం' వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు చేరువ చేశారు. ప్రత్యేకించి, సాంకేతికతపై ఆయనకున్న ముందుచూపుతో హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణానికి పునాదులు వేశారు. ఇది ఐటీ రంగంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టింది. ఆయన హయాంలోనే ఏర్పాటైన డ్వాక్రా సంఘాలు గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశాయని విశ్లేషకులు పేర్కొంటారు.

రాష్ట్ర రాజకీయాలకే పరిమితం కాకుండా జాతీయ స్థాయిలోనూ చంద్రబాబు కీలక పాత్ర పోషించారు. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో, ఇద్దరు ప్రధానుల ఎంపికలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు. ఏపీజే అబ్దుల్ కలాంను రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రతిపాదించడంలోనూ చంద్రబాబు ముఖ్య భూమిక వహించారు.

2004, 2009 ఎన్నికల్లో వరుస ఓటముల తర్వాత పదేళ్లపాటు ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఆ సమయంలో ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారు. రాష్ట్ర విభజన అనంతరం, 2014లో నవ్యాంధ్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి, రాజధాని అమరావతి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇటీవలి ఎన్నికల్లో ఘన విజయంతో నాలుగోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించిన ఆయన, ప్రస్తుతం నవ్యాంధ్ర పునర్నిర్మాణ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

డ్రాగన్, ఏనుగు ఒక్కటవ్వాలి.. భారత్– చైనా సంబంధాలపై జిన్‌పింగ్

షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సు కోసం భారత ప్రధాని మోదీ చైనాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఇరుదేశాల మధ్య సంబంధాలపై మాట్లాడారు. ఈ క్రమంలో జిన్‌పింగ్‌మాట్లాడుతూ.. భారత్– చైనా స్నేహంగా ఉండటం సరైన నిర్ణయమన్నారు.

ప్రధాని మోదీని మరోసారి కలవడం తనకు ఎంతో ఆనందంగా ఉందంటూ.. ఎస్‌సీవో సదస్సుకు జిన్‌పింగ్ ఆహ్వానం పలికారు. గతేడాది కజన్‌లో ఇరువురి నేతల మధ్య జరిగిన భేటీని జిన్‌పింగ్ గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాలు.. గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులని పేర్కొన్నారు. ఇరు దేశాల్లోని ప్రజల

## మొదటి పేజీ తరువాయి

శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సంబంధాల పునరుద్ధరణ బాధ్యతను తాము భుజాన వేసుకున్నామన్నారు. పొరుగు దేశాలుగా తమ మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఇరు దేశాల విజయాలకు దోహదపడే అంశాల్లో.. డ్రాగన్, ఏనుగు కలిసి రావడం సరైన ఎంపికన్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షికంగా స్థిర, దృఢమైన సంబంధాలు దీర్ఘకాలం కొనసాగేలా చూసుకోవాలన్నారు. ప్రపంచంలో శాంతి, శ్రేయస్సు కోసం భారత్– చైనాలు బాధ్యతను తీసుకోవాలని జిన్‌పింగ్ పిలుపునిచ్చారు.

అంతకు ముందు ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చైనాతో సానుకూల సంబంధాలు కొనసాగించేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. ఇరుదేశాల సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం నెలకొన్నాయని, కైలాశ్ మానససరోవర్ యాత్ర కూడా తిరిగి ప్రారంభమైందని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులు పునఃప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఇరుదేశాల మధ్య సహకారంతో దాదాపు 2.8 బిలియన్ల మంది ప్రజల ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు.

# గవర్నర్ హోదాలో సొంతగడ్డకు విచ్చేసిన అశోక్ గజపతిరాజు

స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ అశోక్ గజపతిరాజు అక్కడ ఉన్నవారిని ఆప్యాయంగా పలకరించారు. గోవా గవర్నర్ హోదాలో తొలిసారిగా తన నివాసానికి వచ్చిన అశోక్ గజపతిరాజును చూసి కుటుంబ సభ్యులు, అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఇంటింటికీ స్మార్ట్ రేషన్ కార్డులు.. తెనాలిలో స్వయంగా అందించిన మంత్రి నాదెండ్ల

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 31)**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ఆధునికంగా మార్చే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 1.46 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని నందివెలుగు గ్రామంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి మంత్రులు స్మార్ట్ కార్డులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 15వ తేదీలోగా ప్రతి ఇంటికీ స్మార్ట్ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్డుల ద్వారా రాష్ట్రంలోని సుమారు నాలుగు కోట్ల మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు. గుంటూరు జిల్లాలో 5.85 లక్షల మందికి, ఒక్క తెనాలి నియోజకవర్గంలోనే 83 వేల మందికి ఈ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. క్యూఆర్ కోడ్ సౌకర్యంతో కూడిన ఈ కార్డును స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు సరుకులు తీసుకున్న వివరాలు వెంటనే ప్రభుత్వానికి చేరుతాయని, దీనివల్ల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. పోర్టబులిటీ విధానం ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని గుర్తుచేశారు.

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని మనోహర్ తెలిపారు. దీపం-2 పథకం కింద మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీని నిలబెట్టుకుంటున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా పార్టీలకు అతీతంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ దుష్ట ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. రేషన్ పంపిణీకి సంబంధించి ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నంబర్ 1967కు ఫోన్ చేయవచ్చని సూచించారు.

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ రేషన్ కార్డులను అమలు చేయడం గర్వకారణమన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. రూ.4 వేల పెన్షన్, తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లు, అన్నదాత సుఖీభవ ద్వారా రూ.3,175 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. అమరావతి, పోలవరం పనులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఎన్నికల ముందు నందివెలుగు గ్రామానికి రావడానికి రోడ్లు అధ్వానంగా ఉండేవని, ఇప్పుడు తాము వేసిన రోడ్లతో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు.

# జెట్ ఇంజిన్లను తయారుచేస్తాం

ప్రతిపాదిత సుదర్శన చక్ర గగనతల రక్షణ వ్యవస్థను రానున్న 10 ఏళ్లల్లో పూర్తిగా అభివృద్ధిచేసి, దీనిని దేశంలోని కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామని అన్నారు. శక్తిమంతమైన స్వదేశీ జెట్ ఇంజిన్లను అభివృద్ధిచేసే సవాలును భారత్ స్వీకరించిందని, ఈ కీలకమైన ప్రాజెక్టుకు సన్నాహాలు పూర్తయ్యాయని, అతి త్వరలోనే దీని ఫలితాలు కనిపిస్తాయని రాజ్‌నాథ్ తెలిపారు. "భారత్ ఎవరితో శత్రుత్వాన్ని కోరుకోదు. కానీ తన ప్రయోజనాల విషయంలో రాజీపడదు. దేశ ప్రజలు, రైతులు, చిరువ్యాపారుల సంక్షేమమే మాకు ప్రాధాన్యం. భారత్‌ను ఎంత ఒత్తిడికి గురిచేస్తే అంత ఎత్తుకు ఎదుగుతుంది" అంటూ అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అనంతరం ఆయన ఉత్తర్‌ప్రదేశ్‌లోని నొయిడాకు చేరుకుని రఫే ఎంఫిబీర్ ప్రైవేట్ లిమిటెడ్ రక్షణ పరికరాల పరిశ్రమ ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడారు. ఆధునిక యుద్ధంలో డ్రోన్లు కీలక వ్యూహంగా మారాయని, వీటిని యుద్ధంలో భాగం చేయాల్సిన అవసరం ఎంతో ఉందని నొక్కిచెప్పారు.

# మంత్రి నారా లోకేశ్ కు మరో అరుదైన గౌరవం

మంత్రికి ప్రత్యేక ఆహ్వానం అందింది. ప్రతిష్టాత్మక స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో పాల్గొనాలని మంత్రి లోకేశ్కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఆహ్వాన లేఖను పంపారు. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రశంసించింది. ఈ మేరకు స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేశ్ ను కోరింది. గత 20 ఏళ్లలో భారత్ కు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు ఈ కార్యక్రమం ద్వారా ఆస్ట్రేలియాలో పర్యటించారని పేర్కొంది. 2001లో ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా ఇందులో పాల్గొన్నారని వెల్లడించింది.

స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావడం ద్వారా ఆస్ట్రేలియాలోని కీలక రాజకీయ నేతలు, విద్యారంగ నిపుణులు, వ్యాపారవేత్తలు, ప్రవాస భారతీయులతో సమావేశమయ్యే అవకాశం ఏర్పడుతుంది. తద్వారా ఏపీ అభివృద్ధి ప్రాధాన్యతలు.. ముఖ్యంగా విద్యారంగం, నైపుణ్యాలు, పెట్టుబడులు, ఆక్వాకల్చర్, మౌలిక వసతులపై ఆస్ట్రేలియాతో చర్చించేందుకు ఈ పర్యటన దోహదం చేస్తుంది.

# డ్రాగన్, ఏనుగు ఒక్కటవ్వాలి.. భారత్– చైనా సంబంధాలపై జిన్‌పింగ్

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 31)**

షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సు కోసం భారత ప్రధాని మోదీ చైనాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఇరుదేశాల మధ్య సంబంధాలపై మాట్లాడారు. ఈ క్రమంలో జిన్‌పింగ్‌మాట్లాడుతూ.. భారత్– చైనా స్నేహంగా ఉండటం సరైన నిర్ణయమన్నారు.

ప్రధాని మోదీని మరోసారి కలవడం తనకు ఎంతో ఆనందంగా ఉందంటూ.. ఎస్‌సీవో సదస్సుకు జిన్‌పింగ్ ఆహ్వానం పలికారు. గతేడాది కజన్‌లో ఇరువురి నేతల మధ్య జరిగిన భేటీని జిన్‌పింగ్ గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాలు.. గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులని పేర్కొన్నారు. ఇరు దేశాల్లోని ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సంబంధాల పునరుద్ధరణ బాధ్యతను తాము భుజాన వేసుకున్నామన్నారు. పొరుగు దేశాలుగా తమ మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఇరు దేశాల విజయాలకు దోహదపడే అంశాల్లో.. డ్రాగన్, ఏనుగు కలిసి రావడం సరైన ఎంపికన్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షికంగా స్థిర, దృఢమైన సంబంధాలు దీర్ఘకాలం కొనసాగేలా చూసుకోవాలన్నారు. ప్రపంచంలో శాంతి, శ్రేయస్సు కోసం భారత్– చైనాలు బాధ్యతను తీసుకోవాలని జిన్‌పింగ్ పిలుపునిచ్చారు.

అంతకు ముందు ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చైనాతో సానుకూల సంబంధాలు కొనసాగించేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. ఇరుదేశాల సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం నెలకొన్నాయని, కైలాశ్ మానససరోవర్ యాత్ర కూడా తిరిగి ప్రారంభమైందని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులు పునఃప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఇరుదేశాల మధ్య సహకారంతో దాదాపు 2.8 బిలియన్ల మంది ప్రజల ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు.

# గణేష్ నిమజ్జనంలో పోలీసుల బందోబస్తు


## సగిలేరు, గుండ్లకమ్మ వాగుల ప్రవాహంతో కంభం చెరువుకి చేరుతున్న వరదనీరు

## ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న పోలీసులు

**(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగష్టు 31)**

కంభం మండలంలోని పలు చోట్లనుండి ఆదివారం గణేష్ విగ్రహాలు నిమజ్జనం కోసం కంభం చెరువుకి రావడంతో విషయం తెలుసుకున్న కంభం సీఐ మల్లికార్జున, ఎస్సై నరసింహారావు తన సిబ్బందితో కంభం చెరువుకి వచ్చి ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా దగ్గరుండి నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. భారీ వర్షాలతో కంభం చెరువుకి సగిలేరు గుండ్లకమ్మ వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున కంభం చెరువుకి వరదనీరు భారీగా వచ్చి చేరుతుంది. అందువలన నిమజ్జనం జరిగేటప్పుడు పిల్లలు పెద్దలు ఎలాంటి ఆడ మగ తేడాలేకుండా అధిక సంఖ్యలో పాల్గొంటారు కావున నిమజ్జనం సమయంలో పిల్లలు నీటి వద్దకు వెళ్లకుండా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని దగ్గరుండి నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# ఏపీలో మూడు రోజులపాటు భారీ వర్షాలు.. వాతావరణ శాఖ హెచ్చరికలు

**వాయవ్య బంగాళాఖాతం మీదుగా ఉపరితల ఆవర్తనం**
**రేపు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్న ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్**
**గురువారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని సూచన**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 31)**

ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయవ్య బంగాళాఖాతం మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా రాగల మూడు రోజుల్లో రాష్ట్రంలో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.పశ్చిమ బెంగాల్-ఒడిశా తీరాలకు ఆనుకుని వాయవ్య బంగాళాఖాతం మీదుగా 1.5-1.8 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రేపు (సెప్టెంబర్ 2) బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ఫలితంగా తూర్పు గాలులు బలంగా వీచే అవకాశం ఉండటంతో పాటు తీర ప్రాంతాల్లో వర్షాలు మళ్లీ పెరగనున్నాయన్నారు.

ఈ రోజు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో మోస్తరు వర్షాలు, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం



# శ్రీ వాసవి మాత సాక్షిగా ఏపీ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం ఆవిర్భావం





## ఏపీ రాష్ట్ర కన్వీనర్‌గా సిహెచ్ రవికుమార్ కో కన్వీనర్లుగా దేవతి భగవాన్ నారాయణ, భవిరిశెట్టి రామారావు, ఓబులశెట్టి రాధాకృష్ణ, డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, జి శ్రీనివాస్ విజయవంతమైన ఆత్మీయ కలయిక

**(షణ్ముఖ వెలుగు, పెనుగొండ, ఆగస్టు 31)**

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యుల జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా సిహెచ్ రవికుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి పాదాల చెంత ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి ఆర్యవైశ్య జర్నలిస్టులు సుమారు 200 మంది హాజరయ్యారు. శ్రీ లక్ష్మీనరసింహ కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలనం చేసి, వాసవి మాత చిత్రపటానికి పూలమాలవేసి సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అందరూ కలిసి రాష్ట్ర కన్వీనర్‌గా సిహెచ్ రవికుమార్ ను, కో కన్వీనర్లుగా మంగళగిరికి చెందిన దేవతి భగవన్ నారాయణ, పల్నాడు జిల్లాకు చెందిన భవిరిశెట్టి రామారావు, ప్రకాశం జిల్లాకు చెందిన ఓబులశెట్టి రాధాకృష్ణ, నెల్లూరు జిల్లాకు చెందిన డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, వైజాగ్ జిల్లాకు చెందిన జి శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టులందరూ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ఒక వేదిక మీదకు రావడం రాష్ట్ర చరిత్రలో శుభపరిణామం అని అన్నారు. తనను రాష్ట్ర కన్వీనర్‌గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ఆర్యవైశ్య పెద్దలు, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, మంత్రి టీజీ భరత్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డుండి రాకేష్, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు

# మండలంలో సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ చేసిన కందుల వసంతలక్ష్మి



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 31)**

మండలంలో అనారోగ్యంతో బాధపడుతూ వైద్యశాలలో ఖర్చు చేసి ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాల వారికి మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి వారి అభ్యున్నతి కొరకు ప్రభుత్వం చేపట్టిన సీఎం సహాయ నిధిని అర్హత కలిగిన లబ్ధిదారులకు మంజూరు చేయించి వారిని ఆర్థికంగా ఆదుకోవడం జరిగింది. మండలంలోని తర్లుపాడు గ్రామానికి చెందిన జంకె విజయలక్ష్మి కి రూ.40 వేలు, సూర్యపల్లి గ్రామానికి చెంది నంబుల రవణమ్మకు రూ.20వేలు, గ్రంధి మంగమ్మకు రూ.30,786, మద్దికుంట్ల వెంకటరంగమ్మకు రూ.30,786లు, గానుగుపెంట గ్రామానికి చెందిన మూడమంచు కొండయ్యకు రూ.82,711, మొత్తం రూ.2,04,283ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వసంతలక్ష్మి లబ్ధిదారులతో మాట్లాడుతూ పది కాలాల పాటు సీఎం చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండి రాష్ట్ర ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలని, ప్రతి ఒక్కరు ఆయనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలోటిడిపి మండల కన్వీనర్

# ఒంగోలులో 'సుందర కాండ' చిత్ర యూనిట్ సందడి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)**

సుందర కాండ చిత్ర బృందం ఆదివారం ఒంగోలులో సందడి చేసింది. నారా రోహిత్ ప్రధా పాత్రలో శ్రీదేవి విజయ్కుమార్, వృతి వాఘాని హీరోయిన్లుగా దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడ రూపొందించిన సుందర కాండ చిత్రం ఆగస్టు 27న విడుదలై విజయవంతంగా ప్రదర్శితమవుతా ఈ నేపథ్యంలో ప్రేక్షకులను కృతజ్ఞతలు తెలిపేందుకు సుందర కాండ చిత్ర బృందం విజయోత యాత్ర చేపట్టింది. ఆదివారం ఉదయం గుంటూరు నుంచి బయలుదేరి ఒంగోలు వచ్చింది. స్థానిక గోరంట్ల కాంప్లెక్స్కు చేరుకున్న చిత్ర బృందానికి థియేటర్ యాజమాన్యం ఘన స్వాగతం పలికింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పాల్గొన్నారు. సినీ రంగంలో హీరోగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నందమూరి బాలకృష్ణకు భాకాంక్షలు తెలియజేస్తూ ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, హీరో రోహిత్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే పూట్లాడుతూ హీరో నారా రోహిత్ విభిన్న పాత్రలు పోషిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారన్నారు. ఇటీవల విడుదలైన సుందరాకాండ విజయం సాధించడం పట్ల అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా హీరో నారా రోహిత్ మాట్లాడుతూ ప్రేక్షకులకు నచ్చే విధంగా సినిమాలను ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిపారు. సుందర కాండ సినిమా విజయాన్ని సొంతం చేసుకోవటం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో తన అభిమానుల కోసం మరిన్ని మంచి సినిమాలు



# గణేష్ నిమజ్జన ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)**

ప్రకాశం జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జన ఉత్సవాలు అత్యంత శాంతియుతంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రజలకు సూచించారు. గణేష్ నిమజ్జన ప్రదేశాల్లో భద్రతా దృష్ట్యా ప్రజలు, భక్తులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ప్రాగంణంలో ఏర్పాటు చేసిన పోలీసు గణనాథుడు, 5 రోజులు పూజలందుకున్న అనంతరం ఆదివారం ఉదయం జిల్లా ఎస్పీ స్వయంగా కొబ్బరికాయ కొట్టి నిమజ్జన ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, చిన్నారులు పెద్దఎత్తున పాల్గొని, జై భోలో గణేష్ మహరాజ్ కి జై, గణపతిబప్పా మోరియా ఆదా లడ్డూ కాళియా వంటి నినాదాలతో ఊరేగింపుతో బీచ్ కి వినాయకుడిని తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, గణేష్ విగ్రహాలను తీసుకొని నీటిలో లోతుగా ఎవ్వరూ వెళ్లకూడదని, ముఖ్యంగా ఈతరాని వారు ఎట్టి పరిస్థితుల్లోనూ నీటిలోకి దిగరాదని సూచించారు. నిమజ్జన సమయంలో మద్యం సేవించి ఎవరు పాల్గొనరాదని, ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించరాదన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. విగ్రహాల ఊరేగింపులు సజావుగా కొనసాగేందుకు పోలీసు సిబ్బంది పర్యవేక్షణ చేస్తున్నారని, ట్రాఫిక్ జామ్ లేకుండా తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు ఊరేగింపులో పోలీసు వారికి సహకారం అందించాలని, ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే, వెంటనే ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ కె శ్రీనివాసరావు, ఆర్ఐలు రమణరెడ్డి, సీతారామరెడ్డి, ఆర్ఎస్ఐలు



# శ్రీ వాసవి మాత సాక్షిగా ఏపీ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం ఆవిర్భావం













ఇలాంటి ఆర్యవైశ్య పెద్దల ఆశీస్సులతో, అందరి సహాయ సహకారాలతో జర్నలిస్టుల సంక్షేమం కోసం సేవ చేయడానికి తనకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కో దేవతి భగవాన్ నారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్య జర్నలిస్టులు అందరూ ఒక వేదిక మీదకి రావడం శుభ సూచకమని అన్నారు. ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. రాధాకృష్ణ మాట్లాడుతూ తనను రాష్ట్ర కో కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు ఆర్యవైశ్య జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమానికి తాను కృషి చేస్తానని, ఆర్యవైశ్య జర్నలిస్టులందరూ ఒకచోట కలవడం పండుగ వాతావరణం సంతరించుకుందని అన్నారు. నిజమైన పేద, ఆర్యవైశ్య జర్నలిస్టులకు న్యాయం చేసేందుకే యూనియన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫౌండర్ రవికుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు నడుచుకోవాలని సూచించారు. వైజాగ్ నుంచి హాజరైన కో కన్వీనర్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్యవైశ్య జర్నలిస్టులందరూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. మన సంస్థకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. తనను కో కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. రామారావు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున ఆర్యవైశ్య జర్నలిస్టులలో చైతన్యం రావడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. తనను కో కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ కేశవరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అంటే సామాజిక సేవకులని అటువంటి సామాజిక సేవకులే జర్నలిస్టులు అయితే సమాజానికి, ఆర్యవైశ్యులకు ఇంకా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. తనను కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ జిల్లాల ఆర్యవైశ్య జర్నలిస్టులు తమ తమ అనుభవాలను, వారి ద్వారా సమాజానికి చేసిన సేవలను అందరితో పంచుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన జర్నలిస్టులందరూ రవి కుమార్, కోకన్వీనర్లను ఘనంగా సన్మానించారు. కో కన్వీనర్లుగా ఎన్నికైన వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పిఆర్‌సి అత్యాచారాల నిరోధక చట్టాల పై అవగాహన




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 31)**


చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జడ్జి బి.రూపశ్రీ నేతృత్వంలో ఆదివారం కనిగిరి పట్టణంలోని పామూరు బస్టాండ్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న దౌర్జన్యాలు, అన్యాయాలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో, వాటి నిరోధానికి ప్రభుత్వం పలు చట్టాలు అమలు చేస్తోందని అన్నారు. పి.సి.ఆర్. చట్టం -1955 ద్వారా అస్పృశ్యత నిర్మూలనకు, ఎస్సీ, ఎస్టీల (అత్యాచారాల నిరోధక) చట్టం 1989 ద్వారా కులాధారిత హింస, అవమానాలు, భూముల హరణ, సామాజిక బహిష్కరణ వంటి దౌర్జన్యాలను అరికట్టేందుకు ప్రత్యేక నిబంధనలు కల్పించబడ్డాయని అవగాహన కలిగించారు.బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుసయ్యద్ షాహిద్ మాట్లాడుతూ ఈ చట్టాల ప్రకారం బాధితులకు తక్షణ ఉపశమనం, పునరావాసం కల్పించబడుతుందని అన్నారు. నేరస్తులపై తక్షణ అరెస్టు, ప్రత్యేక న్యాయస్థానాల ద్వారా వేగవంతమైన విచారణ జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఈ చట్టాలపై అవగాహన పెంచుకుని, ఎస్సీ, ఎస్టీలపై జరిగే దౌర్జన్యాలను నిరోధించేందుకు ముందుకు రావాలని సామాజిక సమానత్వం, న్యాయం, గౌరవం సాధనలో ఇది ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు. కార్యక్రమం లో పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు,ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యాముల్ గెర్షోమ్, అర్నూరి తిరుపతయ్య, పోలీస్ శాఖ సీతారాం, మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాయి నగర్ లో కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ప్రత్యేక పూజలు

## వేద పండితులచే ఆశీర్వాదం

## ఘనంగా సన్మానించిన సాయి నగర్ గణపతి ఉత్సవ కమిటీ





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 31)**

కనిగిరి సాయి నగర్ లో ఆదివారం గణేష్ ఉత్సవాల సందర్భంగా కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్, వారి తండ్రి సుబ్బారావు, కనిగిరి ఎస్సై శ్రీరామ్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు, సాయి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సింగంపల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర్ రెడ్డి , బొప్పరాజు సుబ్బారావు చీమలమర్రి నాగ ప్రసాద్ కృష్ణమూర్తి సురభి ,సురేష్, ఆర్వీ సుబ్బయ్య, నామ వెంకటేశ్వర్లు, పైడా ప్రసాద్, బత్తుల ప్రసాదు, సురభి సాయి సుబ్రహ్మణ్యం శర్మ వేద పండితులు సారధ్యంలో కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్, డి.ఎస్.పి తండ్రి సుబ్బారావు, కనిగిరి ఎస్సై శ్రీరాం కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి అభివృద్ధి కమిటీ చైర్మన్ ధూళిపాళ్ల మల్లికార్జునరావు, కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు సాదు చలపతిరావు, లోకా రమేష్, పావని మురళి, విసి రామశాస్త్రి, కారుమంచి సాయి, బొప్పరాజు పని, విటపు గోపి, రవి శర్మ బత్తుల సునీల్, గోన దానయ్య, వరమ్మ, శైలజ, రాజేశ్వరి, శ్రావణి, ప్రసన్న, ధూళిపాళ్ల లీలమ్మ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా గణేష్ నిమజ్జనాలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)**

గణేష్ నవరాత్రుల భాగంగా ఒంగోలు నగరం, నలుమూలల నుండి వినాయకునికి ఐదు రోజులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం డీజే పాటలతో, చిన్న, పెద్ద మగ, ఆడ, తేడా లేకుండా డాన్సులు వేసుకుంటూ, రంగులు కొట్టుకుంటూ సంబరాలు నిర్వహించారు. అనంతరం కొత్తపట్నం వద్ద సముద్రంలో గణేష్ విగ్రహాలను కోలాహలంగా నిమజ్జనం చేశారు. కొత్తపట్నం తీరం వెంబడి ఎస్పీ ఆదేశాల మేరకు టూ టౌన్ సిఐ మేడా శ్రీనివాసరావు, కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్, పోలీస్ బృందంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తున్నారు.





















# వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

## లక్షా 11 వేల రూపాయలు పలికిన లడ్డూ
## లడ్డును దక్కించుకున్న టీడీపీ 31వ డివిజన్ కో కన్వీనర్ తంజావూరి శ్రీనివాసమూర్తి











**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)**

ఒంగోలు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు. ఆయన కుటుంబ సభ్యుల తోటి పాల్గొని మట్టి వినాయకుడు నిమజ్జనం చేశారు. అనంతరం లడ్డూ లక్షా 11 వేల రూపాయల ధర పలికింది. ఈ లడ్డూను దక్కించుకునేందుకు పార్టీ నాయకులు పోటీ పడ్డారు. చివరకు టీడీపీ 31వ డివిజన్ కో కన్వీనర్ తంజావూరి శ్రీనివాసమూర్తి లక్షా 11 వేల రూపాయలకు వినాయకుని లడ్డును సొంతం చేసుకున్నారు. వినాయకుని లడ్డును సొంతం చేసుకున్న ఆయన ను టీడీపి నాయకులు అభినందించారు. వినాయకునికి అలంకరించిన రెండు కరెన్సీ మాలలను దక్కించుకునేందుకు తెలుగు మహిళా నాయకురాళ్లు పోటీ పడ్డారు. ఒక కరెన్సీ మాలను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కామరాజుగడ్డ కుసుమ కుమారి 40 వేల రూపాయలకు దక్కించుకోగా, మరో కరెన్సీ మాలను టీడీపీ జిల్లా నాయకురాలు రావుల పద్మజ 27 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, టీడీపీ నగర అధ్యక్షుడు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్, మండవ మురళీకృష్ణ, సీనియర్ నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తపట్నం మండలం మడనూరుకు చెందిన కోలాట బృందం ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. కొంతమంది తెలుగు మహిళా నాయకురాళ్లు వారితో కలిసి కోలాటం ప్రదర్శించి కార్యక్రమాన్ని మరింత ఉత్సాహపరిచారు.

# ఎస్ఐ వెంకట రమణయ్య పదవీ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి



## పోలీస్ శాఖలో రమణయ్య సేవలు ప్రశంసనీయం



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 31)

కందుకూరు పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన మాచవరపు వెంకట రమణయ్య పదవీ విరమణ కార్యక్రమం ఆదివారం మధ్యాహ్నం శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపం నందు జరగగా ముఖ్యఅతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై రమణయ్యకి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పదవీవిరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమే కాకుండా, కుటుంబ సభ్యుల అందరితో ఆనందంగా, సుఖసంతోషాలతో జీవించాలని పోలీస్ శాఖలో కిందిస్థాయి నుంచి రమణయ్య గారు చేసిన సేవ ఎప్పటికీ మర్చిపోలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ అధికారి వి. బాలసుబ్రమణ్యం, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు నియోజకవర్గంలో పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# స్టీల్ ప్లాంటు పరిరక్షణే వైసీ ధ్యేయం

## వైసిపి పోరాటం చేస్తుంది

## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 31)**

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కని స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తుంటే కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయిన లేదని మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు.ఆదివారం వైయస్సార్సీపి విశాఖ పట్నం జిల్లా వైసీపి విస్తృత స్థాయి సమావేశం మద్దిలపాలెం వైసీపీ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆధ్వక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ గారి తో కలిసి కదిరి బాబురావు గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తే రాజీనామాలు చేస్తామన్న అప్పటి టీడీపి ఎమ్మెల్యే లు నేడు నోరు మెదపడం లేదన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేఖంగా త్వరలో యాక్షన్ ప్లాన్ రూపొందించి కూటమి ప్రభుత్వం పై వైసిపి పోరాటం చేస్తుందని అన్నారు. విశాఖ జిల్లాలో బూత్ ,పట్టణ ,మండల కమిటీలు త్వరగా పూర్తి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న నిజమైన వైసీపీ కార్యకర్తలకి పార్టీ పదవులు ఇవ్వాలని సూచించారు.నాడు వైసీపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ద్వారా పేదలకు లక్షల రూపాయలు లబ్ది చేకూరేదని నేడు కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. బాబు ష్యూరిటి మోసం గ్యారంటీ ఇంటింటి కార్యక్రమం వేగవంతం చేసి కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, పసుపులేటి బాల రాజు, సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, మొల్లి అప్పారావు, తిప్పల శ్రీనివాస్ దేవన్‌రెడ్డి, శాసన మండలి సభ్యులు కుంభ రవి బాబు, మాజీ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, తైనాల విజయ కుమార్, తిప్పల గురుమూర్తిరెడ్డి, చింతలపూడి వెంకట రామయ్య, మాజీ నగర మేయర్ గోలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ కోటమూరి సతీష్, పార్టీ కార్యలయం పర్యవేక్షకులు రవి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నిమజ్జనానికి కదిలిన గణనాథులు

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 31)**

మండల కేంద్రమైన తర్లుపాడులో ఆగస్టు 27వ తేదీన కొలువుదీరిన గణనాథులకు ఆర్యవైశ్య గణేష్ యూత్, రెడ్డి గణేష్ యూత్, యాదవ్ గణేష్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు ఘనంగా పూజలు నిర్వహించారు. 5వ రోజు నిమజ్జనానికి గ్రామ పురవీధులలో భక్తుల కోలాహలంల మధ్య గణనాథులను అంగరంగ వైభవంగా తరలించారు. ఈ సందర్భంగా గణనాథుల వద్ద నిర్వహించిన లడ్డు వేలం పాటలలో ఆర్యవైశ్య సోదరుడు పోలేపల్లి జనార్ధన్‌రావు 30 కేజీల లడ్డును రూ.30 వేలకు దక్కించుకున్నాడు. 8 కేజీల లడ్డును ఏరువ నర్సారెడ్డి రూ.20,000లకు దక్కించుకున్నాడు. ఊరేగింపులో గ్రామ ప్రజలందరూ భారీ స్థాయిలో పాల్గొని, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రభుత్వ నిబంధనలకు అనుగునంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య, రెడ్డి, యాదవ్, గణేష్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 31)**

కందుకూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ఉన్నం కొండలరావు స్వగృహంలో జరిగిన కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు నార్నే రోశయ్య, షేక్ రఫీ, మాదాల మాల్యాద్రి, ఇతర నాయకులు పాల్గొన్నారు..

# వలిమా రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 31)**

కందుకూరు పట్టణంలోని ఎస్‌వీఎస్ కళ్యాణ మండపంలో శనివారం రాత్రి షేక్ సుభాని బాషా వలిమా రిసెప్షన్ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తల్లపనేని రవీంద్ర, ముప్పరాజు కృష్ణారావు, షేక్ షరీఫ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఆపస్ ఆధ్వర్యంలో మన పాఠశాల మన ఆత్మ గౌరవం కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)**

ఒంగోలులోని ఏకేవీకే కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మన పాఠశాల మన ఆత్మగౌరవం పోస్టర్ను ఆర్‌ఎస్ఎస్ ప్రాంత కార్యవాహక ఏ వేణుగోపాల్ నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు ప్రోత్సహించేలాగా చూడాలని, విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని, మాతృభాషలో విద్యాబోధన జరుగునట్లు ఆపస్ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన కార్యదర్శి సి హెచ్ శ్రావణ కుమార్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కే మల్లికార్జునరావు, ఆంధ్రకేసరి విద్యా కేంద్రం అధ్యక్షుడు మండవ నాగేశ్వరరావు, జిల్లా బాధ్యులు కే శంకర్రావు, బివిఎస్ గుణ ప్రసాద్, వై కోటేశ్వరరావు, కే విశ్వేశ్వరరావు, మధుసూదనరావు, ప్రసాద్, రాము, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## కాపునాడు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు

### సిద్ధం కృష్ణవేణి ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు చైర్మన్‌ను సన్మానించిన కూటమి మహిళలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 31)**

మార్కెట్ యార్డు చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మాలపాటి వెంకటరెడ్డి, కమిటీ సభ్యులను కాపునాడు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సిద్ధం కృష్ణవేణి ఆధ్వర్యంలో కూటమి మహిళలు ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన మాలపాటి వెంకటరెడ్డి ను అభినందించడం సంతోషకరమని కాపునాడు మార్కాపురం నియోజకవర్గ అధ్యక్షురాలు సిద్ధం కృష్ణవేణి తెలిపారు. భవిష్యత్తులో మార్కెట్ యార్డ్ తరుపున రైతులకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేయాలని వారు ఆయనను కోరారు. ఈ సందర్భంగా మాలపాటి వెంకటరెడ్డి మాట్లాడుతూ టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు సహకారంతో నాకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి దక్కిందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సహకారంతో మార్కెట్ యార్డ్ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపునాడు నియోజకవర్గ అధ్యక్షురాలు సిద్ధం కృష్ణవేణి తో పాటు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ జార్జి ఇనిస్ట్యూట్ ఆఫ్ ఫార్మసీ డాక్టర్ యాపర్తి. సునీత , వాసవి , జనసేన, టిడిపి మండల అధ్యక్షురాలు మర్రి ఝాన్సీ, బిజెపి మహిళా నాయకురాలు మద్దెల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఫోటో నెం. 8, 9

వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజల్లో

పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 31)

కందుకూరు పట్టణ పరిధిలోని దూబగుంట గ్రామంలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం రాత్రి వినాయక మండపంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు, యువకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అత్తంటి నాగేంద్రరావు, అత్తంటి శ్రీహరి నాయుడు, అత్తంటి మధు, గుండవరపు లక్ష్మీనరసింహం మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఫోటో నెం. 23

మొక్కు తీర్చుకున్న ఏలూరి వెంకట నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 31)

గొబ్బూరు గ్రామ మాజీ సర్పంచ్ వైసిపి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరి వెంకట నారాయణరెడ్డి ముక్కుబడి సమర్పించుకునేందుకు ఆహ్వానించడం జరిగినది. అనంతరం శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారు దేవస్థానం సన్నిధిలో స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏరువ చిన్న కోటిరెడ్డి, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు కొత్తపల్లి సర్పంచ్ వెన్నా శివకృష్ణారెడ్డి, మండల వైస్ కన్వీనర్, తంగిరాలపల్లి సర్పంచ్ తోకల ఆవులయ్య యాదవ్, వజ్రాల ఆదిరెడ్డి, మండల యువ నాయకులు ఏరువా శేషసేనారెడ్డి, మండల వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఎంపిటిసి గొట్టం గోపాల్‌రెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కేషయ్య గౌడ్, రేగుమానపల్లి సర్పంచ్, మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు పాలగిరి రామాంజిరెడ్డి, పుచ్చకాయలపల్లి సర్పంచ్ రామస్వామిరెడ్డి, గుమ్మా అంకయ్య యాదవ్, యువ నాయకులు మరంరెడ్డి శివారెడ్డి, రాగంరెడ్డి శివారెడ్డి, దుద్యాల వెంకటేశ్వర్‌రెడ్డి, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# అనాథ వికలాంగ వృద్ధ మహిళకు ఆసరా

## వృద్ధాశ్రమంలో చేర్పించిన ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ షేక్ ఇస్మాయిల్

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 31)**

మార్కాపురం పట్టణం తూర్పు బజార్ కి చెందిన చెందిన గూండా లక్ష్మీ అనే వికలాంగ వృద్ధ మహిళ గత నెల రోజుల నుంచి ఎర్రగొండపాలెం పట్టణ గవర్నమెంట్ కాలేజీకి ఎదురుగా ఉన్నటువంటి బస్సు సెంటర్లో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఇక్కడ వదిలిపెట్టి వెళ్ళటం జరిగింది. ఆ మహిళ నెలరోజుల నుంచి రోడ్డున పోయేవారు అందించే ఆహారం తినుకుంటూ ఇక్కడే నడవలేని స్థితిలో నిర్జీవంగా ఉన్నటువంటి సంఘటన ముస్లింయూత్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ షేక్ ఇస్మాయిల్‌కి ఈ విషయం తెలిసిన వెంటనే ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటింగ్ కమిటీ మెంబర్ మంద మరియా బాబు సొసైటీ సభ్యులు షేక్ భాషా మహమ్మద్ రఫీ సహకారంతో ఆ వృద్ధ మహిళ వద్దకు వచ్చి ఆమె వివరాలు తెలుసుకొని భోజనం పెట్టి ఆశ్రమంలో చేర్పించే విధంగా చర్యలు చేపట్టి కొమరోలు లోని దీపు అనాధ వద్దురా ఆశ్రమంలో చేర్పించడం జరిగింది. ఇస్మాయిల్ మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునే విధంగా ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని తెలియజేశారు. కనిపించిన తల్లిదండ్రులను ఈ విధంగా రోడ్డుపాలు చేయడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. వారి బంధువులు కూడా ఈ సంఘటనలు పట్టించుకోకపోవడం చాలా దురదృష్టకమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సామాజిక స్పృహ కలిగి ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వారిని ఆశ్రమంలో చేర్పించే విధంగా ప్రజలు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని ఇస్మాయిల్ కోరారు.





# దళిత సంక్షేమం చట్టాల అమలు పై 6, 7 తేదీల్లో విజయవాడలో సదస్సు

## దళిత నేత నీలం నాగేంద్రరావు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)**



సెప్టెంబర్ 6, 7 తేదీల్లో విజయవాడలో దళిత సంక్షేమం రక్షణ చట్టాల అమలు , భూమి హక్కులు తదితర అంశాలపై సదస్సు నిర్వహిస్తున్నామని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలైనా దళిత సంక్షేమం కుందేటి కొమ్ముగానే మిగిలిపోయింది అన్నారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లను పునరుద్ధరించి సబ్సిడీ రుణాలు విడుదల చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేయక కాలయాపన చేస్తుందన్నారు . 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.341 కోట్లు మంజూరు చేశామని దాంబికాలు చేశామని పలికిన ప్రభుత్వం ఒక రూపాయి కూడా విడుదల చేయలేదు అన్నారు. అలాగే మాదిగ కార్పొరేషన్ కూడా వందల కోట్లు విడుదల చేశామని ప్రకటనలే కానీ పైసా రిలీజ్ చేయలేదు అన్నారు. మరలా 2025-26 సంవత్సరానికి 341 కోట్లు సబ్సిడీగా చూపిస్తూ యాక్షన్ ప్లాన్ వేలకోట్లలో విడుదల చేసి ఆన్లైన్ కూడా ఆపేశారు అన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఇడబ్ల్యుఎస్ అగ్రకులాల వారికి సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తూ వారి వయస్సు 60 సంవత్సరాలుగా నిర్ణయించారు కానీ ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 50 ఏళ్లకు కుదించడం ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా అణిచివేయడం అన్నారు. ఎస్సీ ఎస్టీలకు బ్యాంకులతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వం నేరుగా ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతకు ఇచ్చే ఎన్ ఎస్ సి ఎఫ్ డి సి, ఎన్ ఎస్ టి ఎఫ్ డి సి, ఎన్ ఎస్ కే ఎఫ్ డి సి రాష్ట్ర ప్రభుత్వం ఆపేసింది అన్నారు. అలాగే పోరాడి సాధించుకున్న ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలను పంచ పాండవులు మంచం పోల్ల కథల ప్రభుత్వాలు మార్చాయి అన్నారు. రాష్ట్రంలో భూ హక్కుల చట్టం, అలాగే అటవీ హక్కుల చట్టం జీవోలోనే కనిపిస్తుంది అన్నారు. ఆదాని కంపెనీలకు సోలార్ ప్రాజెక్టులకు రాజధాని నిర్మాణానికి భూమి సేకరిస్తున్నారు తప్ప. 79 ఏళ్ల స్వతంత్ర భారతంలో దళితులకు స్మశాన భూములు కూడా కేటాయించలేదు అన్నారు. నక్సలైటులతో ప్రభుత్వ చర్చల అప్పుడు దళితుల భూముల సమస్యపై ప్రభుత్వము ఏర్పాటు చేసిన కోనేరు రంగారావు కమిటీ జీవోలకు ప్రభుత్వాలు పాత్ర వేశాయి అన్నారు. అందిసిపేటరి బెయిల్ కూడా ఇవ్వదగని ఎస్ టి ఎస్ సి ఎస్ టి కేసుల్లో రాజ్యాంగానికి విరుద్ధంగా 41 ఏ నోటీసులు ఇచ్చి అగ్రకుల నిందితులకు గొడుగు పడుతున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ బాధితులపై కౌంటర్ కేసులు పెడుతూ కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలను భయప్రాంతులని చేస్తుంది అన్నారు. కావున కూటమి ప్రభుత్వంలో దళితుల సంక్షేమం భూమి హక్కులు ఎస్సీ ఎస్టీ చట్టాల అమలు తదితర అంశాలపై ఫిబ్రవరి 6, 7 తేదీలలో విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరుగు రెండు రోజుల సమావేశాలను జయప్రదం చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేందర్‌రావు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాలకు ఆంధ్ర రాష్ట్ర దళిత నాయకులే కాకుండా తెలంగాణ, ఉద్యమకారులు మేధావులు పాల్గొని పై అంశాల పై భవిష్యత్తు కార్యాచరణ కూడా నిర్ణయిస్తారని నీలం నాగేంద్రరావు తెలిపారు. ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, కస్సుర్తి ఆమెన్ రాజు, మల్లెపూలు శాంత కుమార్, తదితరులు ఉన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com